# పిరికి ప్రియుడు

— శారద

ఉదయం 8 గంటలు. రాత్రల్లా కొట్టిన గాలివాన నుండి తూర్పుదిక్కు ఇప్పడిప్పడే బయటపడుతోందా అన్నట్టు సూర్యకిరణాలు వొస్తున్నె ఎర్రగా. మబ్బులు పొగకి మల్లే తేలిపోతున్నై. అప్పటిదాకా ఏడ్చి, తల్లి పవ్వలు పెట్టగానే నవ్వే కుర్రాడి వర్చస్సుగా వుంది ప్రకృతి. మబ్బులు వీడలేదు. గంభీరమైన చిక్కని నీలాకాశం అక్కడక్కడ కన్పిస్తోంది. వాననీళ్ళు రోడ్డు ప్రక్కన కాలువలా ప్రవహిస్తున్నై. పిల్లలు కాయితం పడవులు చేసి ఆ నీళ్లల్లో వేసి ఆనందంగా ఆడుకుంటున్నారు. రామారావు వెచ్చని స్వెట్టర్ తొడిగి, సిజర్ దమ్ము లాగుతూ, కాఫీ హోటల్‌కెగావును వెడుతో, మా యింటిముందు ఆగి 'ఒరేయ్ రాజా! ఒరేయ్ రాజా!' అని పెద్దగా కేకేశారు. కిటికీ గుండా వాణ్ణి చూశాను. కాని ఈజీఛైర్లో 'ఎడ్గార్‌వాలెస్' నవలలో మునిగి కూచుని లేవబుద్దెయ్యక పలకలేదు. మళ్ళీ వాడు కొంప మునిగిపోయినట్టు అరవడంతో నవలపేజీ గుర్తుగా మడిచి, కుర్చీలో పడేసి, ఒళ్ళు విరుచుకుంటూ 'వస్తున్నా వుండవోయ్' అని అరచి, చలి యింకా బాధిస్తుండడం వల్ల, స్వెట్టర్ తొడుక్కుని బైటకొచ్చాను. నన్ను చూడగానే రామారావు రిస్టువాచీ వంక చూసి 'ఏరోయ్, రోజురోజుకీ ఓ గంట ఆలస్యంగా తెల్లావారుతోందే నీకు మరీ!' అన్నాడు వాడి మామూలు ధోరణిలో. వాటి యెదట ఎట్టి పరాభవాన్ని ఎప్పుడూ, భరించడం ఇష్టం లేని నేను, 'ఏడిశావులే గానీ ఊరుకో, నేను లేచి రెండు ట్రిప్పులు కాఫీ తాగి ఎడ్గార్ వాలెస్ 30 పేజీలు చదివి అరపేకెట్టు సిగరెట్లు తగలేసినతర్వాత, వొచ్చావు. పైగా ఇప్పడే తెల్లవారుతోందిట. నీమొహమేమిరా వాయనా?' అనేటప్పటికి నా మిత్రుడు కాస్త తగ్గాడు. తగ్గక తప్పలేదు కూడాను. ఇక విషయం మార్చే ధోరణిలో 'పదరా, అయ్యరు హోటల్‌కి ఆకలేస్తోంది!' అన్నాడు. ఇంకో రెండుమాట్లు కాఫీ తాగినాఖర్వాలేని, యువకుణ్ణి గనక వెంటనే బయలుదేరాను. ఇద్దరం మాటాపలుకూ లేకుండా 'కాళికాంబ కేఫ్'లో చొరబడ్డాం త్వరత్వరగా. కాఫీ అనే అమరపానీయం పడితే గానీ ఏ పని చెయ్యలేని ఇరవయ్యో శతాబ్దం మాడల్ యువకుడు రామారావు (నేనూ అంతే...). లావాటి ఇడ్డెను 4 తిని, వేడి కాఫీ చప్పరించి, సంభాషణకి క్రమంగా దిగాడు. నిజానికి ఇలాంటి సంభాషణ లేకపోతే ఊళ్ళో వార్తలు చిటికెలో ఎలా పాకిపోతాయ్? రాష్ట్రంలోవీ, లోకంలోవీ ఐతే, పత్రికల్లో పడతయ్ గాని, వూళ్ళో 'ఇంట్రెస్టు'గల వ్యక్తిగత సమాచారాలు, రామారావు బోటి వార్తావాహకుడే లేకపోతే మనకెలా తెలియడం? రామారావు, సిగరెట్ మొదటిగుక్క వొయ్యారంగా వొదిలి 'విన్నావురా, మన పిచ్చయ్య లవ్ ఎఫైర్?' అన్నాడు నెమ్మదిగా. నాకు ఆనందాశ్చర్యాలు ఒక్కమాటు కలిగి, 'ఆ! ఏమిటి? మన పిచ్చయ్య లవ్‌ఎఫైరా? బావుంది! చెప్ప సాంతం' అన్నాను అతి కుతూహలంతో, సిగరెట్ ముట్టిస్తో. రామారావు విషయంలోకి వెంటనే దిగాడు.

'పిచ్చయ్య ఊళ్ళోంచి ఉడాయించాడురా!'

'ఏమిటీ? ఊళ్ళోనించే! ఏం?'

'ఆ! అంతులేకుండా!'

'అదీ తెలీకనే ప్లీడరుగారు అల్లాడుతున్నారు'

'ఏ ప్లీడరు?'

'గోవిందరావు బి.ఎ.బి.యల్.'

'3వ అడ్డరోడ్డు ఎనిమిదో నెంబర్ ఇంటి పెద్దమనిషేనా?'

'నీకెట్టా తెలుసురా ఆయన్ని?'

ఆరేణ్ణెల్ల కింద పిచ్చయ్య చెప్పాడులే. ఆయన దగ్గర వీడు గుమస్తాగిరి వెలిగిస్తున్నాట్టగా?

'ఆదే! అదే!'

'అంటే?'

'చెబుతా విను'

'చెప్ప'

'పిచ్చయ్య నాతో చెప్పిందంతా, వాడు చెబుతున్నట్టే చెబుతా మధ్య మన కవిత్వం కొంత ఉంటుంది'

'ఎట్టాగోట్టా చప్పన ఏడవరా!'

'వినవోయ్, వూరకే...! ఇవాల్టికి వారం క్రితం. పిచ్చయ్య రాత్రి 7 గం. ప్రాంతాల క్లబ్‌లో చీట్లపేక దగ్గర ఎత్తాడు ఈ వ్యవహారం. మేమిద్దరం మాత్రం, ఓ మూల బల్లదగ్గర 'సెట్లు' ఆడుతున్నాం. పిచ్చయ్య ఏమంత ఉషారుగా లేకపొయ్యేటప్పటికి నాకు విసుగుపుట్టి 'ఏమిట్రా పిచ్చాయీ, అట్లా ఆముదం తాగిన వాడికిమల్లె వున్నావు' అని అడిగాను. పిచ్చయ్య ఏదో గొణిగాడు. వాడి విషయమై క్లబ్‌లోనూ, బైటా, ఏవో 'స్కాండల్సు' వ్యాపించిన సంగతి మనకు తెలుసునాయె. వాడికి ప్లీడరు గారిచ్చేది 15 రూపాయలు. వీడేమన్నా వందకి తక్కువ లేకుండా జల్సా చేస్తున్నాడాయె. ఎప్పుడూ, సిల్కుచొక్కాలు... లావెండర్ సెంట్లూ...'

'ఈ సోది ఏమిటిరా? అసలు విషయం చెప్పక!' అన్నాను కోపంగా.

'చెబుతున్నాగదోయ్! పిచ్చయ్య ఏదో ఈ 'స్కాండల్స్'కి నొచ్చుకుని ఇట్లా ఐనాడు గాబోలు అనుకున్నాను నేనూ! కాని పిచ్చయ్యే కదిలించాడు నన్ను.

'రామూ! నాకొక సలహా చెబుతావురా?' అన్నాడు నెమ్మదిగా, దిగాలుగా. 'ఓయెస్! దానికేమిటి? ప్రాణస్నేహితుడిని నీకు వెధవది సలహా చెప్పలేనూ?' అన్నాను ధీమాగా.

'అయితే నే చెప్పే కథ ఎవరికీ చెప్పనని ప్రమాణం చెయ్యి ముందు' అన్నాడు.

ఏదో రహస్యం బయటపడపోతుంది గదా, అని వుషారుగా 'నీ తోడు ఎవరికీ చెప్పనురా' అని చేతిలో చెయ్యేసి ప్రమాణం చేసాను. పిచ్చయ్య ప్రారంభించాడు. నేను, కొత్త సిగరెట్ వెలిగించి ఉత్సాహంగా ఊకొట్టున్నాను.

నేను గోవిందరావుగారి దగ్గర గుమాస్తాగా చేరి దాదావు ఐదు నెలలేమో అవుతోంది. గోవిందరావుకి భార్య తప్ప చుట్టాలెవరూ లేనట్టే. పిల్లలూ లేరు. ఆయనికి నలభైఏళ్ళు వుంటాయి. ఆయన భార్య ఇరవై రెండేళ్ళ యువతి పేరు, అనూరాధ. ఆమె సౌందర్యం ప్లీడరుగారి ముందు, కొవ్వొత్తిముందు, మెర్క్యూరీ ల్యాంప్‌లా వుంటుంది. రెండో పెళ్ళి! ప్లీడరుగారి మొదటి భార్య ఎవడితోనో లేచిపోయింది. కారణం... ప్లీడరుగారి అసమర్థత అని నాకు తర్వాత తెలిసింది. ఆమె తెల్లని శరీరచ్ఛాయా, గులాబీ రంగు బుగ్గలు, వెడల్పాటి కళ్ళూ, పురుషుడన్న వాణ్ణల్లా ఆకర్షిస్తాయి. నాదో లెఖ్ఖ? నేనూ కాస్త ఆమెకోసం ఇంకేమన్నా చేయగలననుకున్నాను. ఆ వుద్దేశంలో, ఇంతకీ పేచీ ఏమొచ్చిందంటే, ప్లీడరు లేనప్పుడు, ఆమెని కలుసుకునే అవకాశం ఎంతకీ దొరకదు. ప్లీడరుతో పాటు నేను కోర్టుకు పోవాలాయెను; ఆయనతోపాటే ఇంటికి రావాలాయె. నాకు అనురాధకీ ఎలాంటి సంబంధం కాని ఉండటానికి అవకాశం లేకపోయింది. అయితే నాలో ఆమె సౌందర్యం హత్తుకుపోయి నాకు నిద్ర పట్టనీయక, వేరే ఆలోచనా చేయనీక... పిచ్చెత్తిస్తోంది...'

'అబ్బా– అంత సౌందర్యవతా?' అడిగాను ఆశ్చర్యంగా.

పిచ్చయ్య మొహం దీప్తించింది. మైమరచినట్టు క్షణం ఉండి, 'మెల్లిగా అడుగుతున్నావా? పోతపోసిన బంగారువిగ్రహం... ఆమె మాటల్లో, ఆమె గొంతులోనే ఉంది ఏదో ఆకర్షణ... ప్రత్యేకం... ఏం చెప్పను? ఆమెకి నా



ప్రేమని తెలియజెయ్యాలి... ఎట్లా? అని రోజూ అవస్థపడసాగాను.

ఆరోజు ఆదివారం ఆవేళ ప్లీడరు, మ్యాటినీ షోకి వెళ్తావని చెప్పాడు. ఇదే సమయం అనుకున్నాను. సరిగ్గా 3 1/2 గంటలకల్లా టాయిలెట్ ఐ, ప్లీడరు సినిమాకి వెళ్ళేవరకూ, రోడ్డుమూల కాఫీ హోటల్లో కూచుని, వెళ్ళాడని స్థిరపరచుకున్న తర్వాత ప్లీడరుగారిల్లు చేరుకున్నాను. నిజంగా నా అంత ధైర్యవంతుడు లేడని నా నమ్మకం. అర్ధరాత్రి అయినా, ఎంత చీకట్లోనైనా నిర్భయంగా తిరిగేవాణ్ణి. నా ధైర్యానికి నేను విలువ కట్టుకుంటో, ఆమెని ఎట్లానన్నా కలుసుకుని మాట్లాడగల ధైర్యాన్ని కూడదీసుకుంటూ, నా శక్తిని నేనే అంచనా వేస్తూ, ఆఫీసురూంలోకి పోయినా. నా ధైర్యం నన్ను గడపలోనే వొదిలేసింది. ఆఫీస్ రూంలో పుస్తకాల బీరువా ముందు మీనమేషాలు లెక్కబెడుతోనుంచున్నాను. ఇట్లాంటి సమయం మళ్ళీ లభిస్తుందా? కాని... ఒక్కటి, నేను బొత్తిగా ఆలోచించని విషయం చటుక్కున అప్పడే జ్ఞాపకం వొచ్చింది, దీం తగలెయ్య... ఆమె




నన్ను ప్రేమిస్తోందా అసలు? ఆమెను నేను ధైర్యం చేసి అడుగుతాను... ఆమె వెంటనే ఎదురుతిరిగి ఏ బడితన్నా తీసుకుంటే నా గతేమిటి?... ప్లీడరుకు చెప్తే... ఇంకేమన్నా ఉందా... ఈ వూళ్ళోంచి వుడాయించాల్సి వొస్తుంది...

ప్లీడరిల్లు ఏమంత పెద్దది కాదు. ఆఫీసురూం లోపలివైపు తలుపుతీస్తే అనూరాధ కనపడుతుంది... తియ్యొద్దూ?... ఆ తలుపు వైపు చూడన్నా చూడలేకపోతున్నాను. నా పిరికితనానికి నన్నే తిట్టుకున్నాను... ఆమె నన్ను చూసే చూపులు జ్ఞాపకానికి వొచ్చినై. ఆమెలో నామీద ప్రేమ తప్పక వుంది. ఆవేళ తలుపుదగ్గర నిలబడి, 'పిచ్చయ్యా కూరలు తీసుకొస్తావా?' అని అడిగినప్పుడు, ఆమె నన్ను చూసిన చూపు, సాయంత్రం ఎండలా, వాన ముందు గాలిలా, ఎంత మార్దవంగా వుంది! ... ఎంత ప్రేమ తొణికిసలాడింది ఆమె కళ్ళలో. నేను పిరికివాణ్ణి... ఇట్లా ఆలోచిస్తో అనవసరంగా క్రావు నద్దుతో, బీరువా దగ్గిరే నిలబడి 'లా' పుస్తకాల్ని లెక్కబెడుతున్నాను.

లోపలివైపు తలుపు కిర్రుశబ్దం తోటి తెరుచుకుంది. అనూరాధ!

'ఏం పిచ్చయ్యా! నువ్వు మేటినీకి వెళ్ళలేదా?' అని అడిగింది.

ఆమెకి కళ్ళతో నవ్వేశక్తి ఉంది. నావొళ్ళు జలదరించింది... మళ్ళీ మొగాణ్ణని జ్ఞప్తికి తెచ్చుకుని తమాయించుకున్నాను.

'వెళ్ళలేదండీ! కాస్త రాతపని మిగిలిపోతే వచ్చాను' అన్నాను. లోపల ఆలోచనలతో చొక్కా తడుస్తోంది...

'కాఫీ తాగావా? ఇవ్వాళ కాఫీ నేనిస్తాను. తాగు' అంది. ఆమె మాటల్లో ఎక్కడో ఏ అగాధాలనించో, ప్రేమ ధ్వనిస్తోందని, నా నరాలకి స్ఫురిస్తోంది.

'ఊ' అని మూలిగాను. మాట్లాడలేకపోతున్నాను. ఇంత చవటపని ఇదివరకల్లా అనుకోలేదు... నా మీద నాకే విలువ తగ్గుతోంది.

ఆమె కాఫీగ్లాసు నా చేతికిచ్చినప్పుడు ఆమె వేళ్ళకొనలు నా చేతికి తగిల్నై. నా రక్తం చిందులు తొక్కింది... కాని, ప్రాణభీతో, మదీ చెప్పలేను... నన్ను వెనక్కి లాగుతోంది.

'పిచ్చయ్యా, ఒక మాదిరిగా ఉన్నావేం?' అని నవ్వింది మెల్లిగా. వెన్నెల కాసినట్టయింది. బీరువాలోని లా పుస్తకాలు ప్రేమతో వికసించినై.

'ఏమీ లేదండీ... కాస్త తలనొప్పి వుంది లెండి. కాఫీతో నద్దుకుంది' అన్నాను. అబద్ధం ఆడాను. మరేం జెయ్యను? సౌందర్యోపాసన వుంటేసరా? తెగింపు ఎక్కడ తెద్దాం?

'కూచో. పంతులుగారు ఆరింటికి గాని రారులే' అన్నదామె. ఆ మాటతో నా పిరికితనం కొద్దిగా జారింది– జ్వరం తర్వాత చెమట పోసినట్టు...

'ఇప్పుడు నాలుగున్నర అవుతుందండి' అన్నాను. ఇంకా సాంతంగా పోలేదు భయం.

'పిచ్చయ్యా, నీకు ఇంకా పెళ్ళికాలేదటగా' అని అడిగిందామె. ఆమె భావం నాలో పనిచేస్తోంది. ఆమె పాటి ధైర్యం లేక... మగవాణ్ణట!

'పిచ్చయ్యా! రాత్రికి పంతులుగారు బెజవాడ వెడుతున్నారు... ఒంటరిగా నాకు భయమేస్తో వుంటుంది. రాత్రికి ఇక్కడ వచ్చిపడుకో' అంది మార్దవంగా... అధికారయుతంగా, ఓరగా నాలోకి చూస్తోంది. ఆ చూపులకి అర్థం... నాకు తెలిసింది గాని... మాటల్లో చెప్పలేను.

సంతోషంగా తల ఊగించాను. నా అదృష్టానికి నన్ను నేనే మెచ్చుకొంటో, కాఫీ హోటలుకి పోయి, నాకు నేనే ప్రజంటేషన్‌గా, టీ పార్టీ చేసుకున్నాను ఆ సాయంత్రం.

ఆవేళ రాత్రి ప్లీడరు బెజవాడవెళ్ళాడు. నౌఖరుతో జాగ్రత్తలు చెప్పి. రాత్రి 9 గంటలకి మామూలుకన్న ఎక్కువ ఉత్సాహంతో, అలంకరణ చేసుకున్నాను... ప్లీడరిల్లు చేరుకున్నాను. నాకోసమే గావును. ఇంకా దీపం వెలుగుతోంది. గడప ఎక్కాను. నౌకరు ఎంకడు ఎదురై నవ్వి, 'ఆఫీసు రూంలో పడుకోండి బాబూ' అన్నాడు. తలొంచుకుని ఆఫీసురూంలో నవారు మంచం మీదికి చేరాను. చిన్న నీలం బల్బు వెలుగుతోంది. కిటికీ నుంచి దక్షిణపుగాలి వీస్తోంది. వెన్నెలరోజులు కాదు కిటికీ నుంచి బైటికి చూసాను. అంతా చీకటి... నాకు ఇంకా ఎందుకో, భయం... సందేహం, పీడిస్తున్నై. ఆమె, మామూలుగా, తోడుకోసం... రమ్మన్నదేమో... నేను పొరపడ్డానేమో... ఆడవాళ్ళని నమ్మడమెట్లా?... ఈ వెధవ ఆలోచనలు మాని మంచం మీద వెల్లకిల పడుకుని సిగరెట్ తగలేస్తూ, నిమిషానికోసారి, లోపల తలుపువొంక చూస్తో... దెయ్యం మళ్లే మేలుకుని కూచున్నాను. పదింటిదాకా. నిద్రాదేవిని ఎక్కువసేపు ఆపలేకపోయినా. నిద్రతరంగాలుగా ఆవహిస్తోంది అప్పుడే... మల్లెపూల వాసనగాలికి తేలివచ్చింది సన్నగా అడుగుల చప్పుడైంది... గదిలోని నీలకాంతుల్లో కలిసి, చిక్కని ఆకాశనీలం సిల్కుచీరె కట్టుకుని ఎర్రమొఖమల్ రవికె తొడుక్కుని... తమలపాకులతో ఎర్రనైన చిన్నినోరు... జీరాడే పొడుగైన పాములాంటి జడ... నా అప్సరస... నా కలలరాణి... నన్ను నిద్రలో కలుసుకుంది...

'పిచ్చయ్యా! నీవు ఇంత భయస్తుడివా?' అంది నవ్వుతో, పచ్చకర్పూరం, వాసనలు వేసాయి ఆమె మాటలు. మల్లెపూలు నవ్వాయి, నా భయానికి. ఆమె మెత్తని బాహువుల్లో ఎత్తయిన వక్షాల మధ్య... చిన్నపిల్లడిలా... ముగ్ధుణ్ణై మైమరిచాను.

'నీవు... ఇది నిజమా... కలా...?' అన్నాను. నాకే నమ్మకం కలగలేదు అది కలో నిజమో అని.

నవ్వుగిల్లింది... నవ్వుతోంది... నిజమే! కిటికీ గుండా గాలిలో నైట్‌క్వీన్ వాసనలు వేశాయి.

శుక్రుడు తూర్పున ఎర్రగా, కెంపులా మెరిసాడు.

ఉదయ వాయువులు తట్టిలేపేవరకూ, ఇద్దరం పడుకునే ఉన్నాం.

'ఒకరోజు ఆలస్యంగా తెల్లారగూడదేమిటీ?' అంది చిన్నపిల్లలా... నిద్ర మత్తుగా అర్ధనిమీలిత నేత్రాలను, వికసించే కొత్త రోజా పువ్వులా విప్పతో. నాకూ అట్లానే అనిపించింది.

ఆసమాగమంమొదలు మా ప్రణయం నిరాఘాటంగా పాగింది. మేము రెండు రోజులకీ మూడురోజులకీ కలుసుకునేవాళ్ళం. ప్లీడరు అనుమానించటానికే ఆస్కారమూ కలగలేదు. ప్లీడరుగారు లోపల వరండాలో పడుకునేవాడు. మేము నైట్‌క్వీన్ పాదకింద, కలుసుకునేవాళ్ళం. ప్లీడరు వల్లముందు మైకం వుణ్యమా అని, నా ఆర్థిక పరిస్థితి మారింది.

నిన్న పగలు, ప్లీడరు నాతో ఏదో వాయిదా ఉందని గుంటూరు పోతానని చెప్పాడు. రాత్రికి రానన్నాడు పైగా. నాకు ఎక్కడలేని ఆనందమూ వొచ్చింది. ఇవ్వాళ ధైర్యంగా, హాయిగా... ఆమెని కలుసుకోవచ్చు.

రాత్రి ఎనిమిది గంటల రైలుకి ప్లీడరు స్టేషన్‌కి వెళ్ళాడు. నేను తొరతొరగా, ఆఫీసురూంలోకి వెళ్ళాను మామూలుగా. నౌకరు కొంచెం బెదురుగా కన్పించాడు. అవన్నీ నేను లెఖ్ఖ చెయ్యలేదు నా మైకంలో.

అనూరాధ అప్సరసలా మెల్లగా నడిచివొచ్చింది. నా భావలన్నీ ఆకాశంలో స్వర్గంలో విహరిస్తున్నై. నా క్రావులోకి తన మెత్తని సన్నని వేళ్ళు పోనిస్తో, 'నువ్వు ఎంత అందంగా వున్నావ్' అంది. నా మొహానికి తన మొహం ఆనిచ్చి.

'నీకన్ననా!' అన్నాను. నా మాటలు ఆమె హృదయస్పందనంలో కలిసిపోయినై. నవ్వింది మెల్లిగా.

'పిచ్చయ్యా!... మనం ఎక్కడికన్నా వెళ్ళిపోదాం' అని ప్రశ్నించింది.

'ఇక్కడ హాయిగా ఉండగా ఎక్కడికో వెళ్ళడం ఎందుకూ?' అన్నాను.

అంతరాళాల్లో వేధిస్తున్న భయాన్ని లవండర్ వాసనల్తో కప్పి.

'నువ్వు వొట్టి పిరికివాడివి!' అని నవ్వింది అనూరాధ.

గోడ గడియారం 9 గంటలు కొట్టింది. గంటల మోతలో కలి బైట బరువైన బూట్ల చప్పుడు వినపడ్డది. నా గుండెలు జల్లుమన్నాయ్ అనూరాధ వులిక్కిపడింది.


తలుపు దభాలున నెట్టుకుని ప్లీడరు లోపలికి వచ్చాడు. రైలుకు వెళ్ళ దుగావును... నేనూ... అనూ... మంచం మీదే వున్నాం. ప్లీడరు పెద్ద లై స్విచ్ నొక్కాడు. గదంతా గుప్‌మని వెలిగింది. నాకు నిప్ప అంటుకున్న వుంది. చెమటలు పోశాయి... వొణుకుతున్నాను... ఇంకేముం ఇవాళ్టితో ఆఖరు.

కాని అట్లాంటిదేమీ జరగలేదు. ప్లీడరు నన్ను బాదినా, నాకు అం బాధ అనిపించేది కాదు... కాని.. చిరునవ్వు నవ్వుతో, తీక్షణంగా బై పొమ్మని ఆజ్ఞాపించాడు.

నేను వెంటనే గది నుండి బైటికి వొచ్చేసాను.

మెట్లు దిగుతో వుంటే, కర్రతో బాదే దెబ్బలు వినిపించాయి. నన్న ఏడ్పు కూడా. నాకు ఆవేశం వొచ్చింది... లోపలికెళ్ళి... ఆమెదేమీ లేద నేనే అపరాధినని చెప్పేద్దాం... లేకపోతే ఆ ప్లీడరు పీక నొక్కుదా అనిపించింది.

కాని ఇవేమీ చెయ్యలేకపోయినాను. శూన్యమైన వీధులగుండా వ ఇంటికి చేరాను. రోడ్డుమీదనే మంచం వేసుకుని పడుకున్నాను. నిద్ర మాత్రమూ రావటం లేదు... నీచుడు... ఆమెని అనుభవించలే ఆమెకి మాత్రం ఆత్మ వుండదా? ఆశలు వుండవా? ఆమెకి ఆనం అక్కర్లేదా?... అసలు తనకి భార్య ఎందుకు? 'ప్రిస్టేజి' కోసం... ఆ ఎన్ని బాధలు పెడుతున్నాడో...






ు వెంకడు మెల్లిగా, నా దగ్గరకొచ్చి నిలబడ్డాడు; గాబరాగా తున్నాడు...

ంది రా? చెప్పతొరగా' అన్నాను హృదయోద్వేగంతో.

డు మెల్లిగా... 'అమ్మగారు మిమ్మల్ని అర్జంటుగా రమ్మంది. ాలిట పంతులుగారు బాగా నిద్రపోతున్నాడు' అన్నాడు.

కళ్ళ నీళ్ళచారలు ఇంకా కన్పిస్తోనే వున్నై బుగ్గల మీద. నైట్‌క్వీన్ కింద శోకదేవతలా మంచుని వుంది. దుఃఖభారంతో కళ్ళు ునాయి.

ా...! ఇట్లా జరుగుతుందనుకోలేదు' అన్నాను. ఇంకేమనాలో తోచక.

... ఈ దెబ్బలు చూడు' అని జబ్బలు చూపించి వెక్కివెక్కి . ఎట్లా కొట్టాడామెను?... వాడు మనిషేనా?... నా కళ్ళలోనూ ిరిగినై.'

ా... ఎట్లా ఇక?'... అన్నాను ఏమీ తోచక.

య్యా మనం వెళ్ళిపోదాం నా నగలు... నా దగ్గిర క్యాషూ మొత్తం ేలకి వుంటాయి. మనం ఎక్కడైనా సుఖంగా జీవితం గడపవచ్చు' ద్గదంగా.

సంశయాలు బయల్దేరినాయి. ప్లీడరాయెను. ఏంతంటా ?... కాని పైకి గంభీరంగా, 'వెళ్ళిపోదాం' అన్నాను ధీమాగా, ్బలమీద దెబ్బల్ని చేత్తో సవరిస్తో. కిటికీ నుంచి పడుతున్న కాంతిలో ఆమె వదనం వికసించింది.

రాత్రికే వెళ్ళిపోదాం. నేనిక్కడ బతకలేను పిచ్చీ!' అంది, జాలిగా .

ఫరవాలేదు... నేనున్నాను... రేవురాత్రి ఇటు గుంటకల్లు పొయ్యే పోదాం. రాత్రి ఒంటిగంటకేమో బండి... నువ్వు రెడీగా వుండు...'

'సరే' అని ఆమె ఇంట్లోకి వెళ్ళిపోతోంది. పోతో పోతో ఆమె చెయ్యి ముద్దెట్టుకున్నాను.

ఇంటికి వచ్చి మంచం మీద పడుకున్నాను. మళ్ళీ ఆలోచనలు మనసుని హింసించినై. వెళ్ళిపోతాం... యెట్లా? ప్లీడరు వూరుకుంటాడా? స్టేషన్ యామన్నా, దగ్గిరా, దాపా? కనీసం మైలు ఉంది. బండిమీద పోదామనుకుంటే, బండివాడు రేవుప్లీడరుకు చెప్తితే?... రోడ్డుమీద జనం ఉండరూ?... స్టేషన్‌లో జనం ఉంటారు గద!... ప్లీడరుకు కావాల్సినంత రౌడీగాంగు ఉందిట... నలుగుర్ని పంపాడా... ప్రాణం వుంచుతారా?... నాకు అనూ... కన్నా ప్రాణం మీద తీపి ఎక్కువని అప్పుడు తెలిసింది. తెల్లవార్లూ ఇవే ఆలోచనలు. రామారావు! నువ్వేం చెయ్యమంటావు? ఆమెతో వెళ్ళనా? వెళితే అపాయం గద? ఎట్లా?' అని అడిగాడు పిచ్చయ్య కథ పూర్తిచేసి, ఆదుర్దాగా.

నేనూ ఆలోచించాను. 'పిచ్చయ్యా! వెళ్ళు... నా మాట విని ఆమెతో వెళ్ళిపో. ఆమెలాంటి భార్య నీకు దొరకటం అదృష్టం... ఆమె ఆ పుస్తకాల బొద్దంకితో ఎన్ని బాధలు పడుతుందో!' అన్నాను.

పిచ్చయ్య నా సలహా అంగీకరించాడో లేదో నాకు తెలీదు. తలొంచుకుని క్లబ్‌నించి వెళ్ళిపోయినాడు.

'ఇంతేదా కథ? వాళ్ళిద్దరూ ఆ రాత్రే వుడాయించారా?' అన్నాను సహజంగా. రామారావు కాఫీ తెప్పించి, చప్పరిస్తో గుటకమింగి, 'చెప్పేది వినవోయ్. తెల్లారి ఏం జరిగిందో చూదామని మధ్యాన్నం ప్లీడరింటికి వెళ్ళాను. 2 గంటలవుతుంది. ప్లీడరు నా క్లబ్ స్నేహితుడు, ఇల్లంతా గల్లంతుగా ఉంది. ఆఫీ. గదంతా పొగకమ్మి ఉంది. మనుషులు హడావిడిగా తిరుగుతున్నారు బైటికీ లోపలకీ. గదిలోకి వెళ్ళాను... మంచం మీద ప్లీడరుభార్య వొళ్ళంతా కాలి, పెద్ద పెద్ద బొబ్బలతో మరణావస్థ పడుతోంది. అరి పిచ్చయ్యా! అనుకున్నాను లోపల. పిచ్చయ్య ఆమెని మోసం చేశాడు. ఆమె ప్లీడరు ఎత్తిపొడువులు పడలేక, పగలు ప్లీడరు బైటికి వెళ్ళినప్పుడు, వొళ్ళంతా కిరసనాయిలు పోసుకుని గది తలుపులు వేసుకుని నిప్పంటించుకుంది...'

'ఇంత బాధ ఎందుకూ? బావిలో దూకకపోయింది' అన్నాను వెటకారంగా.

రామారవు నన్ను ఉరిమి చూసి పోరా కసాయి వెధవా! ఆమెని చూస్తే అట్లా మాట్లాడలేవు. వొళ్ళంతా పెద్ద పెద్ద బొబ్బలు... కాని మొహం మాత్రం చిన్నపిల్లలా, అమాయకంగా, శాంతంగా, మరణిస్తున్నాం... మనకిక బాధలు లేవు!' అన్నట్టు వుంది... ఒరే! నేను... ఆమెకీ నాకు పరిచయమూ లేదు గదా! నేను ఏడ్చాను...'

'ఇంతకీ ఆమె చచ్చిపోయిందా?'

'ఆ! కాస్త శ్రద్ధగా వైద్యం చేస్తే బతికేదేమో... కాని ప్లీడరు 'ప్రిస్టేజి' కోసం ఆమె బతికితే, ఒకవేళ ఏమన్నా నామర్దా పనులు చేస్తుందేమో అనుకుని– వెధవ దౌర్భాగ్యుడు... వెధవ 'ప్రిస్టేజీ', కోసం, ఆమెకి ఇంకా ప్రాణం ఉండగానే 'మార్ఫైన్' ఇంజక్షన్ ఇచ్చి చంపాడు. నేను కళ్ళారా చూశాను. వొద్దన్నాను' కాని 'అది బతికి ఆ బాధ భరించలేదోయ్, ఎట్టాగూ పొయ్యే ప్రాణమేనాయె' అన్నాడు వెధవ. నేను బైటికి చెబుతాననుకో! ఎవడు నమ్ముతాడు.

'మరి ప్లీడరు పిచ్చయ్యకోసం అల్లాడుతున్నాడన్నావుగదా, ఎందుకూ?'

'అది ప్రిస్టేజీ' కోసమే. పిచ్చయ్య పారిపోవటం, భార్య ఆత్మహత్యా రెండింటినీ ఇరుగుపొరుగు వారు పోల్చుకుని... అసలు సంగతి బయట పడుతుందేమో అని వెధవ చస్తున్నాడు. మళ్ళీ పిచ్చయ్యనే గుమాస్తాగా వుంచుకుంటే, వీడి వెధవ 'ప్రిస్టేజి' నిలుస్తుందని ఏడ్పు.'

'ఇంతకీ పిచ్చయ్య ఏమైనట్టు?'

'ఏట్లో కలిసాడు. ఎక్కడ చస్తే మనకేం?'